"కాశ్మీర్ ప్రిన్సెస్"ను కూల్చినదీ, నాగ విద్రోహ చర్యలను రెచ్చగొట్టినదీ - సి.ఐ.ఎ!

[గత సంచికలలో జాన్‌స్మిత్ బాల్యం, విద్యాభ్యాసం, యుద్ధ నౌకలో ఉద్యోగం, రహస్య సంకేతాలను భేదించడంలో నైపుణ్యం, భారతదేశంలో రహస్య సంకేత నిపుణునిగా ఉద్యోగ ప్రారంభం, సిగరెట్ లైటర్‌లో అమర్చిన మినియేచర్ కెమేరాతో ఫొటోలు తీసి విదేశీ రాయబార కార్యాలయాలలో రహస్య లిపి భేదనం, సమాచార సేకరణ, గుర్‌గాన్ రోడ్డులోని సంకేత స్థావరం భారత సైన్యంలో జనరల్ తిమ్మయ్యతో బాటు అమెరికా గూఢచారి శాఖకు గల అనేకమంది ఆత్మీయుల గుట్టుమట్లు, జనరల్ తిమ్మయ్య ఆత్మకథను అమెరికా గూఢచారి ఇవాన్సు రచించడం, ప్రధాని నెహ్రూ కార్యదర్శి మత్తయ్‌పై సి. ఐ. ఎ. దాడి భారతదేశంలో ఫిలిప్పీన్స్ రాయబారి గూఢచారి కార్యకలాపాలు వర్ణించబడ్డాయి.

ఇక చదవండి :

సంపా]

నాగాలాండులో విద్రోహ చర్యలు

భారత, పాకిస్తాన్ దేశాల ప్రజల మధ్య శత్రుత్వభావాన్ని రేకెత్తించడానికై అమెరికా గూఢచారిశాఖ తన గాయకత్వలా కృషి చేసింది. ప్రత్యేక స్వతంత్ర నాగరాష్ట్ర స్థాపనకై ప్రచారం ప్రారంభించిన వారికి అమెరికన్‌ల నుండి విస్తృత మయిన సహాయం లభించింది. 1956 ఆకురాలు కాలంలో అమెరికన్ నావికాదళ సహాయంతో అమెరికా సాంకేతిక సహకార సంస్థతో బాటు ఒక సి.ఐ.ఎ ఏజెంటు ఇంఫాల్ చేరుకుని, నాగకాతి ప్రజల నాయకులతో రహస్య సమావేశం జరిపాడు.

అమెరికా గూఢచారి శాఖవారు నాగతెగ నాయకులకు ఆ సమావేశంలో అనేక లక్షల రూపాయలను, బోలెడంత ఆయుధ సామగ్రిని, బాటిళ్లతోబాటు వాషింగ్టన్‌లో తయారైన రహస్యపలహాలను, సూచనలనుకూడా అందజేశారు. ఆ సూచనలప్రకారం, వారు భారత సైన్యంపై తీవ్రమైన ప్రతిఘాతం దర్యంకు పూనుకోవాలి.

వారి అంతిమ ఆశయం భారత యూనియను నుండి విడిపోవడం, కాగా, అమెరికనులు వారి ప్రత్యక్ష సహాయానికి వచ్చే అంతవరకూ వారు ఐక్యతా వ్యతిరేకతర్యలు జరుపుతూ వుండాలి.

డక్కాలోని సి. ఐ. ఏ. ఏజెంటైన అమెరికను కాన్సల్‌జనరల్ భారత సరిహద్దుమీదుగా తూర్పుపాకిస్తాన్‌కు జేరుకొన్న ప్రత్యేక నాగ రాష్ట్రోద్యమ నాయకులతో రహస్య సమావేశంలోనే, వారికి ప్రత్యేక సూచనలతోబాటు, పెద్దమొత్తంలో సొమ్మును అందజేశాడు. తూర్పుపాకిస్తాన్‌లోని తోపేసుకులార్ అనే సి.ఐ.ఏ. ఏజెంటు డక్కాలోని జాన్‌గ్రోవర్ మొదలైన రాయబార కార్యాలయోద్యోగుల సహాయంతో నాగవిద్రోహ నాయకులకు అయుధాలను అందజేశాడు. ఢిల్లీలో విక్లా రా ఎ పా ర్ కు పై ములాతో సన్నిహిత సంబంధాలుండేవి.

1950 లో పాకిస్తాను రాయబార కార్యాలయంలో జేరిన సి. ఐ. ఎ ఏజెంటు డేవిడ్ హెచ్‌పీల్లి భారతదేశంలోని సి. ఐ. ఎ. ఏజెంట్ల కార్యకలాపాలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకుని, డక్కాలో అమెరికా గూఢచారి శాఖను పటిష్ఠంచేసిన సిద్ధుడు 1962లో భారతదేశానికి జేరుకున్నాడు.

గోముఖ వ్యాఘ్రం

1956 నాటికి కొంచెం ముందుగా భారతదేశం చేరుకున్న డేవిడ్‌బర్డెన్ అనే సి.ఐ.ఎ ఏజెంటు పాకిస్తాను సరిహద్దు జిల్లాలలోని విచ్ఛిన్న కార్యకలాపాలలో విశేషంగా పాల్గొన్నాడు. సన్నగా, పొడుగ్గావున్న ఈ వ్యక్తి దారుణ ఐదుపుతో కృంగిపోతున్నదన్నట్లు కనిపిస్తాడు. అరుగుడు దిష్టితంగ్రంథి యైన బర్డెన్ తరచు భారవిషయాలను గురించి ప్రసంగిస్తూ వుండేవాడు. తర్కిలో ప్రార్థనలు జరుపుతూండేవాడు.

ఈ పైపై కార్యక్రమాలన్నీకూడా అతని అమెరికన్ ఏజెంటు అవతారానికి అవగుంఠనాలు మాత్రమే. తన అంగరక్షకుడైన ఎ. ఛాప్‌మన్‌తో కలసి విచ్ఛిన్నకర కార్యకలాపాలలో పాల్గొనే నాగతెగ విద్రోహ నాయకులతో రహస్య సమావేశాలు జరుపుతూ వుండేవాడు. భారతదేశంలోని కొందరు పాకిస్తాని రాయబార ఉద్యోగములు ముఖ్యంగా మిలటరీ అటాచీ అమెరికన్ రాయబారి కార్యాలయంలోని సి. ఐ. ఎ తో సన్నిహిత సంబంధాలు పెట్టుకొనే వారు. భారతప్రభుత్వంతీసుకోబోయే రాజకీయ తర్యలగురించీ, నాగాలాండుకు సంబంధించిన దాని విధానాన్ని గురించి, భారత సాయుధ సేనల బలాబలాలగురించీ సి. ఐ. ఎ. వారికి సమాచారాన్ని అందజేసేది.

"కాశ్మీర్ ప్రిన్సెస్" విమాన ప్రమాదం

1955 వసంతకాలంలో "కాశ్మీర్‌ప్రిన్సెస్" అనే భారత విమానానికి సంభవించిన ఘోర ప్రమాదం ప్రపంచ జనులను దిగ్భ్రాంతులను చేసింది. అది బాండుంగ్ మహాసభకు ఆసియా, ఆఫ్రికా ప్రతినిధులను తీసుకు పోతున్న సమయంలో పెకింగ్-బాండుంగ్‌ల మధ్య యీ ప్రమాదం సంభవించింది.

బాండుంగ్ మహాసభను ఏ విధంగానైనా జరుగకుండా చూడటానికి సామ్రాజ్యవాద ఏజెంట్లు, అందునా ముఖ్యంగా అమెరికా గూఢచారి శాఖవారు కంకణం కట్టుకుని చేసిన ప్రయత్న ఫలితమే యీ ఘోర ప్రమాదం. ఆ ప్రమాదంనుండి బ్రతికి బయటపడిన భారత ఇంజనీరు అనంత శ్రీధర కార్నిక్ సాక్ష్యం యీ విషయాన్ని నిర్వివాదంగా బయటపెట్టింది.

ప్రమాద వివరాలు

"కాశ్మీర్ రాజకుమారి" ఆరోజున 8 వేల మీటర్ల ఎత్తున జకార్తా దిశగా పయనిస్తోంది. అకస్మాత్తుగా సామానుగదిలో పెద్ద పేలుడు వినవచ్చింది. భయభ్రాంతులైన ప్రయాణీకులు విమానపు రెక్కలు అగ్నికి ఆహుతికావడాన్ని చూశారు. అల్యూమినియంరేకులు అట్టముక్కల్లా కాలిపోసాగాయి. కరిగిన లోహం ముద్దలు ముద్దలుగా క్రిందపడ నారంభించింది. సింగపూరులోని విమానాశ్రయమింకా 180 మైళ్ల దూరముంది. పొగలు, పెగలు ఎగజిమ్ముతున్న విమానం త్వర త్వరగా క్రిందికి దిగిపోసాగింది.

కైవేను డాతార్ సముద్రంలో దిగేందుకు నిర్ణయించుకోవడంతో విమానం బలంగా వెళ్ళి సముద్రాన్ని తాకింది. టాంజసుండి గాసోలీనూ, అయిలూ బుస్సుమని పైకి తన్నాయి.

విమానపోదముడైన కార్నిక్ తో బాటు డీకిన్, పాకర్ అనూహ్య అత్యంత విస్మయకర పరిస్థితుల్లో ప్రమాదంనుండి బయటపడ్డారు, అలా రక్షింపబడిన క్షణంలోనే యీ దారుణ విద్రోహదర్యను ప్రపంచమంతటికీ వెల్లడిస్తామని వారు ప్రతిజ్ఞ చూశారు. వారి పోరవ మూలంగా ఇండోనేషియాను ప్రభుత్వం ఒక విచారణసంఘాన్ని నియమించడం, వారు జరిపిన విచారణలో విద్రోహులుద్దేశపూర్వకంగా పెట్టిన బాంబు వలితంగానే యీ ప్రమాదం సంభవించినట్లు బయటపడటం జరిగింది. ఆ బాంబు ముక్కలు సముద్రంలో దొరికాయి, విమాన ప్రమాదం విద్రోహదర్య వలితమని ప్రపంచానికి రుజువైంది.

ఓరెండేళ్ళతరువాత "కాశ్మీర్‌రాజకుమారి" ధ్వంసంలో యదార్థకర్తగా నాకు కొంతపాత్ర వుందని తెలియనున్నానకు మితిలేనాశ్చర్యం కలిగింది భారతదేశంలోని సి. ఐ. ఎ. కొత్త అధికారియైన హారీ రోజిట్స్కీ 1957 లో భారతదేశం వచ్చాడు. (భారతదేశంలోని సి. ఐ. ఎ. ముఖ్యుడుగా అతని కార్యకలాపాలను మరింత విపులంగా వరిశీలించవలసిన అవసరం వుంది. కొన్ని రోజులు పోయాక అతని కార్యకలాపాలపై సమగ్రంగా వ్రాయదలచుకున్నాను —జాన్ స్మిత్.) * హారీ రోజిట్స్కీ యీ విషయాన్ని నాకు చెప్పాడు.

1955 వసంతకాలంలో ఒక రోజున జాక్ కుర్రన్ (అతనే హారీ సి. ఐ. ఎ. లో ముఖ్యుడని నాకు చెప్పాడు.) నా దగ్గరకు వచ్చి "స్మిత్, అర్జెంటుగా సమ్మోళన చేసి పెట్టాలి, మెయిడెన్ (కన్యక) హోటల్ దగ్గర వీకోసం కొందరు ఎదురు చూస్తూ వుంటారు. వాళ్ళకు సమ్మోళన చేస్తూ వుండండి రావాలి" అన్నాడు.

మెయిడెన్ హోటల్

నేను నవ్వి తమాషాగా "పేరుమాత్రం బలేగావుంది, నాకోసం ఎలాంటి మెయిడెన్ (కన్యక) వేచి వుంటుందేమిటక్కడ!" అన్నాను.

అతను గంభీరంగా "కన్యావుండకు కాంతా వుండదు. వాన్‌ఫెన్ అనే వ్యక్తి వుంటాడక్కడ, నేనిచ్చానని చెప్పు. అతనికి వస్తువు నప్పగించిరావాలి. కొందరం బయటగా వుంటుందనుకో" అన్నాడు.

"అంత బయటవుండటానికి అందులో ఏ ముందేమిటి?, అని ప్రశ్నించాను.

"స్మిత్, నాకేమీ తెలియదు. వీకేం చెప్పేదీ తెరవకుండా అందజెయ్యమన్న మాదనంతో అది మాకు చేరింది" అన్నాడు కుర్రన్.

నేనా పంచి నెత్తగా దాలా బరువే వుంది!

"జాన్, నువ్వు వస్తావుని వీకి బయటకు లెక్కలోది కాదు. త్వరగా బయలేరు. పంటి బిగువు ఎత్తుకున్నంత భద్రంగా తీసుకెళ్ళాలి సుమా!" అన్నాడు కుర్రన్.

రాయబార కార్యాలయంనుండి ఢిల్లీ గేటును, దర్వాజాగంట్‌మార్కెటును దాటాను. వీధులన్నీ కార్లతోను, రకరకాల వింత వాహనాలతోను కిట కిట లాడుతున్నాయి. కొద్ది నిముషాలలో నేనొక పాత హోటలు ముందాగాను. అదే "మెయిడెన్ హోటల్."

నా కాలాగగానే పోర్టర్లు బిల బిల మంటూ వచ్చి నా పంచి లోనికి తీసుకుపోయారు. నీడ్కా సూటు ధరించిన ఓ యువకుడు వచ్చి, దడుక్కున నా పంచి నందుకుని భద్రంగా టేబుల్ మీద పెట్టాడు. తర్వాత అతడు (వాన్‌ఫెన్) నా దగ్గరకు వచ్చి, కూర్చోమని కోరి, సిగరెట్టు పెట్టెను నా ముందుకు జరిపాడు. ఆ సిగరెట్టు నా కంత రుచించలేదు గాని, దాని సువాసన మటుకు ప్రేమించి వుగాకు పరిమళాన్ని ఆస్వాదించి తెచ్చింది.

వాన్‌ఫెన్ ఓ కప్పునిండా టీ పోసినాకిచ్చి, భారతదేశంలో ఎక్కడా యింత మంచి టీ లభించదనీ అది ప్రపంచ ప్రసిద్ధమైన లండన్ స్టీన్ టీ అనీ చెప్పాడు. మొత్తం మీద అతను మంచివాడిగా కనిపించాడు.

థైమ్ బాంబులతో ఉడాయించిన వాన్ ఫెన్

నేను రాయబార కార్యాలయానికి తిరిగి వెళ్ళి కుర్రాన్‌తో పని పూర్తి చేసుకు వచ్చానని చెప్పాను. ఆ విషయం తనకు అంతకు ముందే తెలుసుననీ, వాన్‌ఫెన్ అన్నదే భారతదేశంనుండి విమానం లో వెళ్ళిపోయాడు కూడాననీ చెప్పాడు.

ఆ సంఘటనను నేను దాదాపుగా మరచిపోయాను. విమాన విధ్వంసక తర్య పూర్తి అయినాక ఒక రోజున హారీ రోజిట్స్కీ వచ్చి "జాన్, నీకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలోయ్. "మెయిడెన్ హోటలు"పని నువ్వానందిని తీసుకు పోవడంలో చాలా సాహసం చేశావు. ఆ పనిలో చాలా ప్రమాదం యిమిడివుంది." అని మాత్రం చెప్పాడు. మేరీకీ నాకూ వివాహమయ్యాక ఆ సంచిలో రెండు థైమ్ బాంబులున్నాయని మేరీ చెప్పింది.

రాయబార కార్యాలయోద్యోగులుగాని, సి. ఐ. ఏ. ఏజెంట్లుగాని ఆ సాహసకార్యానికి పూనుకోడానికి వెనుకంజ వేసినందున, ఆ సంచిలో ఏమున్నదో చెప్పకుండా వాటి నందించే పని నిని నాకు అప్పగించాడు. "మెయిడెన్ హోటలు"లో నా దగ్గర సంచి నందుకున్న వాన్‌ఫెన్ కొమింగ్‌టాంగ్ సభ్యుడు, అతడు ఢిల్లీనా నుండి హాంగ్‌కాంగ్‌కు పారిపోయివచ్చి, కుర్రాన్ క్రింద ఏజెంటుగా పనిచేస్తున్నాడు.

నాభార్య యజమానియైన కుర్రాన్‌తో అనేక విషయాలు మాట్లాడాలని అనిపించినా మేరీ నాకా రహస్యాన్ని చెప్పిన విషయం బయటపడిపోతుందని, నోరు మూసుకుని వూరుకున్నాను. అయితే, మా జమానుల యీ మాదచ్చోదీని ఎప్పుడూ క్షమించరాదని నే నానాడే నిశ్చయించుకున్నాను.

కొమింటాంగ్ - సి.ఐ.ఎ. విలాఖుత్

కొమింటాంగుతో సి. ఐ. ఎ సంబంధాలు విస్తృతంగా పెంపొందాయి. 1957 వేసవి చివరిరోజుల కలకత్తాలోని అమెరికా కాన్సల్ జనరలుతోబాటు కొందరు కొమింటాంగ్ సభ్యులు ఢిల్లీకి వచ్చారు. ఆ రైనాళ్ళందరూ కలకత్తావాసులే. వారికి, సి. ఐ. ఏ కీ మధ్య అమెరికా రాయబార కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేయబడింది. ఆకలకత్తా వీసీ ముఖాన కార్యక్రమం నిర్ణయింపబడింది. ఆ ముఖా సహాయంతో బర్మాలోని కొమింటాంగ్ సభ్యులతో సంబంధాలు ఏర్పడ్డాయి అటు తర్వాత భారత - బర్మా సరిహద్దులో చెలరేగిన సంఘటనలన్నీ మూలా అమెరికా కేంద్ర గూఢచారి శాఖ ప్రత్యక్ష జోక్యంతోనే జరిగింది 1957 లోభారతదేశానికివచ్చిన జేమ్సు బన్స్ కొమింటాంగ్‌తో దగ్గర సంబంధాలను పెట్టుకున్నాడు. అమెరికారాయబార కార్యాలయంలో మూడవ కార్యదర్శిగా అతడికగల పదవి అతని సి. ఐ. ఎ. కార్యకలాపాలకు మారుగు మాత్రమే.

(సశేషం)

కథానిక 'పేపతం' — మహేష్

కౌలుమానం మిట్టమధ్యాహ్నం ఒకటిన్నర. వీరి పొందర్యాలతో, ప్రకృతి సంపదలతో పోటీ పడుతున్నదని కొందరు భ్రమించే విజయవాడ పట్టణం క్రిక్కిరిసిన జనులతో రక్తవర్ణాన్ని అలముకొన్న జన్నుస్థాయిలో, గాలి దొరకని జన సందోళాలు. కూలీలు, చెప్పులు గింగురుపోసాగాయి. నడుచు, కాళ్ళేవంటూ జన్నులెక్కుతున్న ప్రయాణీకుల్ని క్రిందకుతోస్తున్న కండక్టర్లు, ఉదయంనుండి జన్నులలోనం పడిగాపులు కాస్తున్న ప్రజల హాహాకారాలై ప్రతిధ్వన్నిస్తూ, కాలాన్ని తిడ్తున్న కన్నాలు. స్థాంతు ఒకమూల కల్మషం, నాకెందుకన్నట్లు మునుగుతున్న క్రక్షుతున్న మనుగుడొడ్లు, వహనానికి దిగ్భ్రమప్పట్లు దుర్వాసనల్ని తరిస్తున్న ప్రజలు, వీరి వహనానికి సంతోషిస్తున్న అధికారుల చిరునవ్వులు.

మరో అరగంటలో నల్గొండకెళ్ళే పాసెంజరు వక్కన నిల్చొన్న కండక్టరు మాత్రం ప్రయాణీకుల్ని రమ్మని ఆహ్వానిస్తున్నాడు. "ఈ పాటికి జన్నులిందేవల్లా, ఈ రోజు ట్రాఫిక్ మరీ దర్గాలుందే", అని సణుగుకున్నాడు.

అప్పటికి జన్నులో అరుగుడు, సణుగుడు నల్గొండ, ఒకరు కోదాడు, నకిరేకల్లుకు ఒక టీడరు. జన్ను మరో ఇదునిముషాల్లో బయలు దేరుతుందనగా మధ్య వయస్కులైన లంబాడి దంపతులు వసిసల్లనాలితో, రెండు మూటల్తో జన్ను ఎక్కబోయారు. అ హ్వా నించిన కండక్టరు, "మూటలు లోపలికితీసుకరామోకదే, పైనవేయ" మని కసురుకున్నాడు. అంతలో ఆర్. టి. సి. కూలీ మూటలను లాక్కోవడం జన్నుపైన వేయడం జరిగింది.

అతను పదిపైసల కాసును కూలీ చేతుల్లో పెట్టాడు. కాదు మరో పదిపైసలిమ్మని పేచీ పెట్టాడు. "నేను కష్టపడేదాన్ని అన్నాడు పరి పెట్టుకోండు." అన్నాడు ఆ లంబాడి అతను "మీఅబ్బ 'పైసు అయిందర్రా" అంటూ గంట కొట్టాడు కండక్టరు, ఒక పదువుతో జన్ను బయలుదేరింది.

"ఏరా! బార్డీ పైన ఇన్నాయా!" అన్నాడు కండక్టరు. "ఉన్నాయి దొరా!" అని బొడ్డులో దోపినమూటనుతీసి నకిరే కల్లుకు రెండు టికెట్లు తీసుకొన్నాడు. "అయ్యా! పైన పేసిన మూటల్లో అన్నం కుండలున్నాయి. నయిపోతాయి దొరా! జన్ను ఆపితే కిందికి దింపి, లోన పెట్టా" అంటూ బ్రతిమిలాడాడు. అతని మాటలకు పిసుక్కోవడమే తప్ప పన్నవాడు లేదు.

జన్నుకోదాడ దాటేటప్పటికి మెమాలు నాగా కమ్మాయి, మరో కొద్ది క్షణాల్లో వాన జోరు జాస్తయింది. అతను తన అన్నం కుండల మాట చెప్పా గోపెడుతున్నాడు. జన్ను ఆగేది లేదు. అతని మాట వినబడేది లేదు. విన్నా పట్టించుకునేవాడు లేడు. అతని పెద్ద కళ్ళపుగించిమాత్రం, మొగునివంక బాడతో చూస్తూవుంది. వీరి వ్యవహరం ద్రవిస్తూంది టీడరు మనస్సు.

ప్రయాణీకుడు నిశ్శబ్దం - మీ కుపు లా రి గా గల ఇంధ్రధనస్సును ధరించి మేఘం వానను వేటాడుతున్నాడు. జన్ను వేగం తగ్గింది. అతను ముందు కూర్చున్న వ్యక్తిని నెమ్మదిగా పదే పదే ఏడుస్తున్నాడు. అలా అరగంట గడిచింది.

"ఏరా! ఏమన్నా తిన్నావా! నీ మూటల సంగతి కండక్టర్ని అడుగు" అని కసురు మన్నాడు ముందు ప్రయాణీకుడు.

అప్పటికి కొద్ది కొద్దిగా వాన తీవ్రత తగ్గుతూవుంది. "కాదు బాబూ, మీ దబ్బునంచి కింద పడ్డాని" - పేటు క్రిందకు చూశాడు. ఆ మాటలతో కంగారుపడ్డ వంచి ఆ యన మీ సీటు క్రిందకు తటుక్కున, చేతిని బాసలాడాడు తీసుకొన్నాడు. దాని లోని క్రొత్త వందరూపాయల నోట్లను వరుసగా లెక్క పెట్టుకున్నాడు. అతని వంక కృతజ్ఞతతో చూశాడు. వంచి సంగతి గట్టిగా చెప్పనేం అన్నాడు. అతని నిజాయితీకి బహుమానంగా ఓ పది రూపాయల నోటును తీసి యివ్వబోయాడు. "దండాలు సామీ! దబ్బుమీది సంపత్తే పిస్సా! నాకుబహుమానం ఎందుకు? మీ దగ్గరే వుంచండి." అన్నాడు. అతని నిజాయితీ, త్యాగాలు ప్రయాణీకులందరి దృష్టిని ఆకర్షిస్తూ తిప్పాయి. అంత క్షణంలో బస్సు ఆపడం. అతని రెండు మూటలు క్రిందికి దింపటానికి తోటి వారు సహాయంచేయడం జరిగింది. కాలంలో ఎంత మార్పు!

అని వానకు తడిసాయి. తుండుగుడ్డతో తుడిచాడు. తన కాళ్ళముందు పెటుకొన్నాడు. అప్పుడా దంపతుల సంతోషం, సంతృప్తి వారి మొగాలల్లో కొట్టవచ్చినట్లు కన్పడింది. వారి అతిరాదంబరతకు టీడరు మాత్రం మనస్సు తోహుపుతిప్పించాడు. ఈ లోకపు అమాయకత్వానికి వారసులు భాళ్ళు జన్ను కనిపించింది.

మరికొద్ది పేట్లో నకిరేకల్లు వచ్చింది. హ్యాండుబ్యాగ్‌ను ఎత్తుకొని టీడరు దిగబోతూ బయట చేయి పెట్టిమాగాడు వాన పడ్డా వుందేమోనని, ఇంతలో జన్నుస్థాపన వద్ద జంటి ఆగింది.

"ఓసేయ్! లచ్చీమంతోడ్డ సంకకెత్తుకో! మూటల్లో నే దిగితాలి" అన్నాడు అతడు.

జన్ను ముగ్గుమ్మీ దించి, ఎక్కేవాడు లేకపోవడంచే 'ఇచ్చ' అంటూ కదిలిపోయింది.

స్థాండుదాపలో కొట్లు దాలా వున్నాయి. ఆకాశం కావటాన మూసివేయబడ్డాయి. ఒక చిన్న కిల్లీకొట్టుక్రింద మాత్రం జల్లుకు తడవకుండానిల్చొనిరెడుగురువిల్చొనివున్నారు. అచిన్న లంబాడి జటుంబానికి జాగాలేదు. టీడరు తలను ఆకొప్పే కాపింది. దావులో సుమారు పదిగజాల దూరంలోవున్న పెద్ద మర్రిచెట్టు క్రిందకు మూటలతో చేరాడు. రాత్రి ఎనిమిది న్నర కావస్తూంది.

రోడ్డు నిర్మానుష్యంగావుంది. విద్యుద్దీపాలు కునుకుతీస్తూ వున్నాయి. గాలి మట్టు తడుగుతూంది. గోకంమీద నీలిమాకారం బొమ్మలు వీధుల్ని నిశ్శబ్దంగా చూస్తూన్నాయి. అప్పుడప్పుడు వర్షపు జల్లు లాకాంతలాం పూసుకు గిలగిలలాడుతున్నాయి.

గంటను పైబడి గడిచింది. వాతావరణం తుపానుగానుం దాల్చదోతోంది. మీన మేషాలు లెక్కిస్తున్న దోరణిలో టీడరు చీకటిదుప్పటి కప్పుకొన్న ఆకాశాన్ని చూస్తూన్నాడు. ఆసమకూనతో ఆ లంబాడీజటుంబం పడ్డున్న బాధను కరిగిపోతున్నాడు.

ఫెళఫెళమని శబ్దం వచ్చింది టెట్టునుంది. "రాముడు మామో" అంటూ అతి దీనంగా కేక వేసింది లచ్చి. 'లచ్చీ' అంటూ ఆమెను వక్షంకు లాగి బిడ్డను తీసుకొన్నాడు. కొమ్ము విరిగింది. లచ్చి తలమీద గట్టిగా ఒరిగింది. స్పృహతప్పి పడిపోవడం. రక్తం తీవ్రంగా స్రవించడం మొదలైంది క్షణాలలో.

ఆపదలో "అమ్మోపానం!"అని అన్నాయి కిల్లీ కొట్టుక్రిందినోళ్ళన్నీ. టీడరు బయటకు లోటి ప్రయాణీకుని హోదాలో ఆ నిర్భాగ్య కుటుంబానికి సరి అవుతైనాడు. "దగ్గరలో డాక్టరుగారి ఆసుపత్రి వుంది తీసుకెళదాం రండిరా!" అన్నాడు కొందరు.

దాకరు వాక్కు విల్చాని. వాన తగ్గుతుందేమోనని, యింటి ముఖంవైపు చూస్తున్నాడు. ఈ శేను రావడంచూసి దీవరించుకున్నాడు

తప్పనిసరై గాయాన్ని పరీక్షించాడు రక్తం రావడం ఏవో కట్లుకట్టాడు. ఒక యింజక్షన్ యిచ్చాడు రాముడువైపు తిరిగి "పెద్ద ప్రమాదమైన గాయం అయినా పరవాలేదు. ఆపరేషన్ చేస్తాను, ఏజాబితమవందలన్నా అవుతుంది, నీవు వీకోడిలా వున్నట్లున్నావు. మూడొందలతో సరిపెట్టుకుంటా." అన్నాడు.

"సామీ! నీ కడుపు పుట్టాం, ఈ జన్మమంతా నీకు సేవచేస్తాం నా లచ్చిని బతికించుసామీ! వంతసొమ్ము నా దగ్గరలేదు." అని తంటాలాడి చేతుల్లో పెట్టుకొని కాళ్ళ మీద పడ్డాడు. మూటవిప్పి నలిగిన పది రూపాయలనోట్లు రెండింటిని డాక్టరు ముందు పెట్టాడు.

లేత గుండె ఆనానికి రాతిగుండె ధనానికి బాలాదూరముందని రాముడికి తెలుసు. డాక్టరు ఒప్పుకోలేదు. వచ్చిన నల్లరూ. టీడరుతోనహాపాదే కుదర్దాడు. "నసేమిరా!" బదరదన్నాడు. రెండురోజుల్లో పైం యింటివద్దనుండి తెప్పించి యిస్తానన్నాడు టీడరు. వైద్యదేవుని మనస్సు కరగలేదు.

"వాన తగ్గుముఖం పడుతున్నట్లుంది. మరో గంటలో పూర్తిగా తగ్గవచ్చు వాళ్ళను బయటకు పంపించి తాళం వేయ"మని కాంపౌండరుతో చెప్పి డాక్టరుతప్పుకున్నాడు. ఈ లోకంలో యుగయుగాలనుండి స్వార్థం, ధనదాహం అనే విషవాయువులు వీస్తూనే వున్నాయి.

కాలం ఒకళ్ళ కాణాచికాదు. కదలిపోయే జీవితానికి కొలంకబడ్డాడు ఒక గంట అట్టే గడిచిపోయింది. రాముడు గుండెలు కూల్చే వ్యథను పొందుతున్నాడు. లచ్చికి స్పృహ వచ్చింది. భాధతో మూల్గింది. బిడ్డనుచూసి మని అడిగింది. బిడ్డనుతీసుకొని ఒళ్ళంతా నిమిరింది. ఆ స్థితిలో కూడా మాతృమూర్తికి తనబిడ్డపై అంతశ్రద్ధ.

మనస్సుదరించిన కాంపౌండరు తనకు తెలిసినసరోడాక్టరువద్ద వెంటనే ఆపరేషన్ చేయిస్తానన్నాడు. పైద్యదూరలకు ప్రమాదే కుండానే యమదూతలు ఆమె ప్రాణాల్ని తీసుకెళ్ళారు.

రాముడురోని పాలాశగంగ పెల్లుకికైకై లేచింది, అతని రక్తనాళాల్లో వేదన్నవహించింది. ఆ పసికందు తల్లిముఖంపైకి పారాడుకున్నాడు.

"నిజాయితీకికాదు ఈ ప్రపంచం. జన్నులోనదొరికిన మనిషిపట్టను వీవు కిమ్మన కుండా తీసికొనివుంటే నీ భార్య ప్రాణం దక్కేది రాములూ" అన్నాడు టీడరు.

"లేదు ఎంతుచుగోరూ! దానికి ఈ భూమి తల్లిమీద మాకేలు తీరిపోయేయి. ఇంకోరి డబ్బు కాజేస్తే అరిపాణం ఎంతగా బాధపడ్తాడో! నా పేరరం యిట్టిగుండాది." అన్నాడు వికలమవుతున్న మనస్సుతో రాముడు.

రాత్రిరగ్గును వేసుకున్న లోకం అతనిన రోదనకువిల్లు పడింది. అతనికిజరిగిన అన్యాయికి భీతిల్లిందిభూమి, అతని వ్యవసుంధరా వక్షంలో గుచ్చుకొన్నశూలం అయిరా దైనందిన జీవితంలో మార్పేమీలేదు.

జాలిగొంతు — ముకురాల రామారెడ్డి

కలవాని జన్మదిన కాహళుల మ్రోతలో
కటిక పేదల పేగు గరగరలు వినబడవు.
క్రొత్త విందల నెన్నో కనుగొనెను మేధావి
నా గుండె ప్రవరించు నాదాలు వినలేదు.
ధరలు పెరుగని సరకులే లేవు సంతలో
గ్రామికుల మైగారు చెమట జాలుకు దక్క
అణు ధూళిలో, దుమ్ములో, దుమారములలో
తేలిపోదా దుర్బలులను దోచెడి జాతి.
నా దైన్యగతి జూచి పరిహసించెడి వారి
కనులు చెమ్మగిలు శుభకాలమే వాదేమొ!
నిశ్శబ్ద నిశిలోన రాలిపడు ఉల్కనై
పోదునా! న్యాయ నేత్రములేని సంఘమున

రేడియో కవర్లకు

డిజైన్ : పై. బాలయ్య, దాండ్లపూర్.

నడుస్తున్న నీడలు

—మాల్య శ్రీ

నడుస్తున్న నీడలు.....
అమృత సంగీతంలోని ఆపశృతుల్లా —
దంద్రదిందిందంలోని కళంకాల్లా —
నడుస్తున్న నీడలు.....
అధునాతన అందాల నగరాల్లో
మలినంగా, మహావికారంగా
నడుస్తున్న నీడలు !.....
వర్షంలో తడిసి ముద్దవుతున్న పావురాలు
ఎర్రబెండలో మాడిపోతున్న గులాబీలు
చలికి కొయ్యబారిపోతున్న హరిణశాబాలు
—ఈ నీడలు !!.....
అనాశితంగా, అర్థనగ్నంగా
నడుస్తున్న నీడలు.....
లోకంలోని దైన్యానికంతకీ సంకేతాలు
జగత్తులోని దౌర్భాగ్యానికంతకీ ప్రతిబింబాలు
—నిజం! ఈ నడుస్తున్న నీడలు !!
ఈ నీడలు - సమాజ స్వార్థానికి బలై కూలిన గోడలు !
ఈ నీడలు-పాలక నేతల వక్రతకి చీకటి జాడలు !
ఈ నీడలు - ఇలాగే ఇరవై సంవత్సరాలుగా
దీనంగా నడుస్తున్న నీడలు...
పాడుపడ్డ సత్రాల్లో -
విరిగి కూలుతున్న వాసాల్లా
కూలిపోతున్న గుడిశల్లో -
పగిలి చిట్లిపోతున్న గాజుపెంకుల్లా
చీకట్లో, ఎంగిలాకుల కుండీ వద్ద -
కలబడి కొట్లాడుకునే కుక్కల్లా,
ఫుట్‌పాతుల మీద -
చీదరగా పారేసిన చెత్తపోగుల్లా,
—నీడలు ! నీడలు !! నడుస్తున్న నీడలు !!!
క్షుధతో...వ్యధతో...గాధలతో...వ్యాధులతో
నీడలు -
అంతస్తులు అవరోధించే - నీడలు
అయిరన్‌గేట్లు అడ్డగించే - నీడలు
పెరిలిన్లు నిరసించే - నీడలు
రోల్సు కార్లు చీల్చుకవెళ్లే - నీడలు
—సర్వత్రా పరిభవింపబడి, తరిమికొట్టబడిన నీడలు...
పిండి పీల్చి పిప్పిచేయబడిన నీడలు...
అస్పృశ్యమైన నీడలు...అనామకమైన నీడలు...
నడుస్తున్న నీడలు...
నడుస్తూ నడుస్తూ, సోలి తూలి వాలిపోతున్న నీడలు...
సర్వత్రా స్వతంత్ర భారతంలో అవమానకరమైన నీడలు...

ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు... చాలు !



కుటుంబ నియంత్రణ కేంద్రానికి గుర్తు ఎఱ్ఱ త్రికోణం